'ప్రజాశక్తి' వార్తకు 'స్పందన'
ప్రభుత్వ భూమి స్వాధీనం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం

మండలంలోని ఉదయమాణిక్యం పంచాయతీ మర్రిపాటివారిపల్లి సమీపంలో గానుగచింత రోడ్డు పక్కన పెద్దకరివేపాకు గుట్టకు ఎదురుగా ఉన్నటువంటి చిన్నమల్లుకుంట ఆక్రమణకు గురయ్యిందని 'ప్రజాశక్తి'లో కథనం ప్రచురితమయ్యింది. దీంతో స్పందించిన రెవెన్యూ సిబ్బంది ఆక్రమణకు గురైన ప్రాంతంలో హెచ్చరిక బోర్డును శనివారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను, చెరువులను, గుట్టలను ఎవరైనా ఆక్రమిస్తే కఠినమైన చర్యలు తప్పవని తహశీల్దార్ దస్తగిరయ్య హెచ్చరించారు.

'మిచాంగ్' తుపాన్ 'అప్రమత్తం'

- మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దు
- గర్భిణులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలి
- జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ సూచనలు

శ్రీనివాస సేథు పైనుంచి వర్షధార

రేపు పాఠశాలలకు సెలవు...'స్పందన' రద్దు

జిల్లా ప్రజలు అవసరమైతే తప్ప ఆదివారం నుండి మూడు రోజులపాటు తుపాను ప్రభావం నేపథ్యంలో బయట వెళ్లరాదని కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సోమవారం పాఠశాలలకు, కళాశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, జిల్లా కలెక్టరేట్లో జరిగే స్పందన కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చే సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

దిగ్బంధంలో గ్రామాలు

ప్రజాశక్తి - తొట్టంబేడు

మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లుతూ ప్రధాన రహదారులు జలమయమై ప్రయాణికులకు అంతరాయం కలిగిస్తున్నాయి. లోతట్టు దళిత, గిరిజన ప్రాంతాలు నీట మునిగాయి. ఓ వైపు వర్షాలకు జ్వరాలు పీడిస్తున్నా వైద్యశాలలకు వెళ్లలేని దుస్థితి నెలకొని ఉంది. నిత్యావసర వస్తువులు తెచ్చుకోడానికి అవస్థలు పడుతున్నారు. మంగళవారం 33.7శాతం మిల్లీమీటర్లు, బుధవారం 20మి.మీ, గురువారం 49.2, శుక్రవారం 49.2 శాతం, శనివారం 26.2 శాతం వర్షపాతమ నమోదయ్యింది. చెరువులన్నీ నిండాయి. దీంతో రైతన్నలు వరి సాగుకు ఉరకలు వేస్తున్నారు. శ్రీకాళహస్తి- కాళంగికి వెళ్లే ప్రధాన రహదారిలో చిట్టత్తూరు కాజ్‌వే పొంగిపొర్లడంతో ఆ మార్గాన వెళ్లే దాదాపు 15గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. శ్రీకాళహస్తి - పిచ్చాటూరు ప్రధాన మార్గంలోని కోవనూరు కాజ్‌వే వల్ల 30 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

చిట్టతూరు ఏరు వాగు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'చెన్నయ్-నెల్లూరు మధ్య మిచాంగ్ తుపాను తీరం దాటే అవకాశం ఉంది. కావున శని, ఆది, సోమవారాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. మత్స్యకారులో సముద్రంలో వేటకు వెళ్లరాదు.. 50-70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలవారు పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని, గర్భిణులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలి' అని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జేసీ డికె బాలాజీతో కలిసి జిల్లా ప్రజానీకాన్ని అప్రమత్తం చేశారు. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులను అప్రమత్తం చేశారు. సోమ, మంగళవారాల్లో పిల్లలు, గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో 24 గంటలూ వసతి, ఫుడ్, ఇతర మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పది రోజుల్లో డెలివరీ అయ్యే గర్భిణీలను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆస్పత్రులకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. పూరిగుడిసెల్లో ఉన్నవారు, కచ్చా గృహాల్లోని వారు పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యావసరాల పంపిణీ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు.

తిరుపతిలో భారీ వర్షం

తిరుపతి నగరంలో భారీ వర్షం కురిసింది. శనివారం మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటలు వరకు వర్షం కురవడంతో నగరంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షం కారణంగా నగరంలో పలు రోడ్లు చెరువులను తలపించాయి. ముఖ్యంగా తిరుమల బైపాస్ రోడ్ లోని శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు చేరిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మహతి ఆడిటోరియం రోడ్డు వర్షపు నీరు రోడ్లపై చేరడంతో వాహనాదారులకు రోడ్లు కనపడకుండా పోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. లక్ష్మీపురం సర్కిల్ వద్ద ఉధృతంగా వర్షం నీరు ప్రవహించడంతో ట్రాఫిక్ పోలీసులు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. డి ఆర్ మహల్ అండర్ రైల్వే బ్రిడ్జి వర్షపు నీరు చేరుకోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రాయల్ చెరువు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కూడా వర్షం నీరు చేరడం ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారింది. వెస్ట్ చర్చి రైల్వే బ్రిడ్జి వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు వర్షపు నీటిని తోడివేశారు.

- తీరప్రాంత గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీదేవి తెలిపారు. పశువుల కాపర్లు మేత కోసం అడవులకు, వాగులు వంకల వద్దకు పోవద్దని సూచించారు.
- తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ భార్గవి, ఎస్ఐ వెకంట నరసింహం విజ్ఞప్తి చేశారు. దూర ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని సూచించారు. వీధుల్లో మురికినీరు చేరిన వెంటనే పంచాయతీ సర్పంచులు వాటిని తొలగించేలా చూడాలన్నారు. విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఎఇ పుణ్యకోటి సూచించారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవచ్చని, వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదని హితవు పలికారు.
- వాగులు వంకలు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోట ఎంపిడిఒ భవాని, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావు, ఎస్ఐ పుల్లారావు సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు తహశీల్దార్ బాల లీలారాణి సూచించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

అంతరాయానికి తావులేకుండా విధులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి తుఫాను ప్రభావంతో రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శనివారం తెలిపారు. తుపాను ముప్పు తొలిగేంతవరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నీటి సరఫరాలో అంతరాయం జరిగితే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.లలిత(9000030436)కు, శానిటేషన్ విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు(9000060797), బాల క్రిష్ణ (8919351660)లను సంప్రదించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే కాల్ సెంటర్ సెల్: 9908799039, 9885307393 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

ప్రధాన వీధులు జలమయం

రేణిగుంట : తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షానికి ప్రధాన వీధులు జలమయమయ్యాయి. పోస్టాఫీసు వీధి వర్షానికి చెరువును తలపిస్తోంది. శనివారం సంత కావడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తహశీల్దార్ ఉదయ సంతోష్ తన సిబ్బందితో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

కార్మికులపై వేధింపులు ఉండవు

స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ హామీ
సిఐటియు నేతలతో చర్చలు సఫలం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

స్విమ్స్‌లో కాంట్రాక్టు కార్మికులను వేధించరాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విజ్ఞప్తి మేరకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ సానుకూలంగా స్పందించారు. శనివారం కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సిఐటియు నేతలతో జనరల్ మేనేజర్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతిలతో కలిసి చర్చలు జరిపారు. కార్మికులను ఇష్టం వచ్చిన రీతిలో సెలవులు ఇవ్వకుండా చిన్న చిన్న కారణాలతో ఇబ్బందులు పెడుతున్నారని, లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్‌లో విలీనం అయిన తరువాత మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్మికులు మొరపెట్టుకున్నారు. సూపర్‌వైజర్లకు సంబంధం లేకుండా సెలవులపై స్పష్టత ఉండాలన్నారు. సెలవుల విషయంలో ఓ విధానాన్ని నిర్ణయిస్తామని, వేతనాల పెంపుదలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని, పని గంటలు నిర్ణయిస్తామని, రాత్రి డ్యూటీలలో మూడు గంటల విశ్రాంతికి అనుమతి ఇస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ హామీ ఇచ్చారు. తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకుంటామని చెప్పారు. స్విమ్స్ కార్మికుల యూనియన్ నేతలు రవి, ముత్తు, సూరి, కోటయ్య, పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

తమపై వేధింపులు ఆపాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులు

చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి

'కోర్టు కమిషన్ గోబ్యాక్' అంటూ నిరసన

ప్రజాశక్తి - పిచ్చాటూరు

నింద్ర మండలం నేతమ్స్ సుగర్ ఫ్యాక్టరీపరిధిలో చెరకు రైతులకు చెల్లించాల్సిన 36 కోట్ల బకాయిలను చెల్లించేంత వరకూ పోరాడతామని చెరకు రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ హెచ్చరించారు. ఫైనాన్స్ కంపెనీని అడ్డు పెట్టుకుని వేలం వేయనీకుండా అడ్డుకుంటూ శనివారం కోర్టు కమిషన్‌ను తీసుకురావడం దారుణమన్నారు. 'కోర్టు కమిషన్ గోబ్యాక్' అంటూ నినాదాలు చేశారు. కోర్టు కమిషన్‌ను పెద్దఎత్తున అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిఐ శ్రీనివాసంతి, ఎస్ఐ శివశంకర్ నరేష్ జోక్యం చేసుకుని పోలీసు బందోబస్తు నిర్వహించారు. రైతుల బకాయిలు నాలుగున్నరేళ్లుగా చెల్లించకపోగా, ఫైనాన్స్ కంపెనీ ఏ విధంగా ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుంటుందో సమాధానం చెప్పాలని కోర్టు కమిషనర్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా కోర్టు కమిషనర్ స్పందిస్తూ తాను కోర్టు ఆదేశాల మేరకు వచ్చానని, రైతుల బకాయిల విషయం కోర్టు దృష్టికి తీసుకెళతానని, నాలుగో తేదీన కోర్టులో వాయిదా ఉందని వెనుదిరిగారు.

మిరపలో ముడతను నివారించండి : ఏడిఏ మెరుగు భాస్కరయ్య

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఇంటి అవసరాల కోసం మిరప పంటను జిల్లా అంతటా రైతులు కొద్దిపాటి విస్తీర్ణంలో రబీ పంటగా సాగుచేస్తారు. ముడత తెగులుకు చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ మెరుగు భాస్కరయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాయుడుపేట, సూళ్లూరుపేట, బి ఎన్ కండ్రిగ మండలాలలో మిరప పంటను వ్యాపార సరళిలో సాగు చేస్తారు. మిరప సాగులో నేడు ఆకు ముడత చీడ రైతులకు పెద్ద సమస్యగా తయారైంది. గతంలో ఈ చీడ ఎక్కువగా తామర పురుగులు, పేను, దోమ వలన వచ్చేది. కానీ నేడు వీటితో పాటు, ఈ పురుగులు వ్యాప్తి చేసే, జెమినీ వైరస్, మోజాయిక్ వైరస్ లు కూడా ముడత సమస్యను మరింత ఇబ్బంది పెడుతున్నాయి . ఈ చీడ సోకిన మొక్కలలో ఆకులు చిన్నవైపోయి, లేత పసుపు రంగుకు మారి, ఆకులు పైకి ముడుచుకుని, రెమ్మలు గిడసబారుతాయి. మొక్కలు బలహీనపడి, పుత, పిందె సరిగా కట్టవు.రైతులు, మిరప సాగులో తొలి దశ నుండి సరైన యాజమాన్య పద్ధతులు పాటించి ఈ చీడను అదుపులో పెట్టవచ్చును. పొలానికి ఆఖరి దిక్కులో ఎకరానికి 200 కిలోల వేప పిండి, తిరిగి బోదెలు ఎగదోయనప్పుడు 100 కిలోల వేప పిండి వేసుకోవాలి. నారు మొక్కలు నాటేందుకు 15 రోజుల ముందు పొలం చుట్టూ 2-3 వరుసల మొక్కజొన్న లేదా సజ్జ మొక్కలను పెంచుకోవాలి. పొలం చుట్టూ, గట్ల వెంబడి వైరస్ లకు, పురుగులకు ఆశ్రయాన్నిచ్చే కలుపులేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. నాటిన తర్వాత ఎకరాకు 10 పసుపు, 10 నీలం రంగు జిగురు అట్టలను పొలంలో ఏర్పాటు చేసుకోవాలి. నారు మొక్కలు పొలంలో నాటే ముందు ఇమిడాక్లోప్రిడ్ (లీ. నీటికి 0.5 మి. లీ) మందు ద్రావణంలో 10 నిమిషాల పాటు ముంచి నాటుకోవాలి. ఈ చర్యల వలన ముడతను కలిగించే పురుగులను, వైరస్ లు పొలంలో పంటను ఆశించకుండా నియంత్రించడానికి వీలుపడుతోంది. మిరప పంటను పొలంలో నాటిన 15 రోజుల తర్వాత ప్రతి రెండు వారాలకు ఒకసారి కింద చెప్పిన పురుగు మందులలో ఒకదానిని, స్ప్రే చేయడం ద్వారా, ముడతను కలుగచేసే పురుగులను, వైరస్ వ్యాప్తిని నివారించవచ్చును. థయామిథాక్సామ్ (లీ. నీటికి0.3గ్రా), ఎసిటామిప్రిడ్(0.2గ్రా), పిప్రోనిల్ గ్రాన్యూల్స్ (0.2గ్రా), స్పినోసాడ్ (0.3 మి. లీ), ఇమిడాక్లోప్రిడ్ ం పిప్రోనిల్ గ్రానిల్స్ (0.2గ్రా), పెగాసస్ (1.5 మి. లీ) . ఈ మందులతో పాటు 10000 పిపిఎం వేప మందును లీటర్ నీటికి 2మి. లీ కలిపి స్ప్రే చేస్తే మంచి ఫలితాలు ఉంటుంది. ముడత వలన బలహీనపడిన మొక్కలకు సూక్ష్మ పోషకాల మిశ్రమం (ఫార్ములా-4) లీటర్ నీటికి 2 గ్రా, 19:19:19 లేదా 13:0:45 నీటిలో కరిగే ఎరువును (లీ.నీటికి 5 గ్రా.) నెల రోజులకు ఒకసారి స్ప్రే చేయడం వలన మొక్కలు ఆరోగ్యంగా ఉండి, మంచి ఫలితాలను ఇస్తాయి.

నిరాటంకంగా విద్యుత్ సరఫరా ఏది? : ఎంపిపి

ప్రజాశక్తి - గూడూరు

గూడూరు మండల పరిధిలోని మంగళపూరు గ్రామంలో 24 గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా ఉండేందుకు ఆ గ్రామం నుండి 25 లక్షలు రూపాయలు చెల్లించారని, ఇంత వరకు అది అమలులో లేదని ఎంపిపి గురవయ్య ఏ ఈ వేంకటేశ్వర్లును అడగగా త్వరలోనే 24 గంటలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిపి బూదూరు గురవయ్య సూచించారు. గూడూరు మండలపరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గురవయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. జగనన్న కాలనీల నిర్మాణాలపై హౌసింగ్ అధికారులతో చర్చించారు. హౌసింగ్ ఎఇ మాట్లాడుతూ లబ్ధిదారులకు నగదును సకాలంలో అందిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ ఎఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పొందడానికి ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం తమ కార్యాలయంలో అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకోవచ్చన్నారు. ఈ సర్వసభ సమావేశంలో వైస్ ఎంపీపీ ఇంద్రాణి, ఎంపీటీసీ మంజుల పాల్గొన్నారు.

మైనార్టీల్లో బిజెపి భయం: చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

భారతీయ జనతా పార్టీని చూసి క్రిస్టియన్ మైనారిటీలు భయభ్రాంతులకు గురవుతున్నారని, దేశంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు నడవడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ఏ శాఖ కార్యాలయం ఎక్కడ ఉందో అక్కడి సిబ్బందికి తెలియకపోవడం దారుణం అన్నారు. ఆలయాల్లో నేడు టికెట్ల దోపిడీ పెచ్చు వీరిపోయిందని, ధనార్జనే ధ్యేయంగా టికెట్లు అమ్ముకుంటూ సామాన్యుడికి భగవంతుని దూరం చేస్తున్నారన్నారు. నేడు రాజకీయాలు భ్రష్టబట్టి పోయాయని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లిపోవడం సర్వసాధారణమైపోతుందన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్, వాసు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్



సిఐటియు అనుబంధ సంఘం ఆటో యూనియన్ నగర మహాసభలు శుక్రవారం తిరుపతి కార్యాలయంలో జరిగాయి. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సురేష్, వాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ తెలిపారు. 9 మంది ఆఫీసు బేరర్స్, 14 మందితో కమిటీ ఎంపికయ్యింది. తిరుపతి నగరంలో అన్ని కూడళ్లలో ఆటో స్టాండులు పెట్టుకునేలా కృషి చేయాలని కమిటీ తీర్మానించింది. ఆటో కార్మికులకు సబ్సిడీతో కూడిన లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు మునిరాజా, ఆటో యూనియన్ కోశాధికారి గంగాధరం, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ బాదుల్లా పాల్గొన్నారు.

టిటిడికి నిధులపై బిజెపి 'లొల్లి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రతి రోజూ కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కేవలం ఒక్కశాతం నిధులు తిరుపతి అభివృద్ధికి కేటాయించాలన్న నిర్ణయంపై బిజెపి 'లొల్లి' చేస్తోంది. సాక్షాత్తు కేంద్రంలోని బిజెపి మోకాలడ్డుతూ మతచాందసవాదులకు, మనుస్మృతికి ఊతమిస్తూ దేవుని పేరుతో రాజకీయాలు చేస్తోందన్న విమర్శలను మూటగట్టుకుంటోంది.

తిరుపతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం. జగత్తులోనే అత్యంత ఆదాయం ఉన్న సంస్థ టిటిడి. తిరుమల, తిరుపతి రెండు కలిపి తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)గా ఏర్పడింది. టిటిడికి తిరుమల శ్రీవారి హుండీ ద్వారా ప్రతి రోజూ 3 నుంచి 4 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రసాదాల విక్రయాలు, దర్శనాలు, గదుల అద్దెలు, దాతల విరాళాలు మరో నాలుగు కోట్ల ఆదాయం. తలనీలాల విక్రయాల ద్వారా, బ్యాంకుల్లోని డిపాజిట్ల ద్వారా, బంగారు ఆభరణాలపై వస్తున్న వడ్డీ, ఇతర అనుబంధ ఆలయాల ఆదాయాలు కలిపితే ప్రతి రోజు కోట్లల్లో ఆదాయం వస్తూనే ఉంది. ఈ నిధులను స్వామివారి కైంకర్యాలకు, భక్తుల అవసరాలు తీర్చేందుకు, ఆధ్యాత్మిక ప్రచారానికి, ఆలయాల సంరక్షణకు, ఇతరత్రా అభివృద్ధికి వెచ్చించడం పరిపాటే. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా, ఏ పార్టీ పరిపాలన చేస్తున్న, ఏ వ్యవస్థ అయినా, ఏ సంస్థ అయినా అభివృద్ధి చేసేందుకే ఉన్నది. భక్తి ప్రచారానికి, భక్తుల సౌకర్యాలతో పాటు టిటిడికి చెందిన నిధులను ఇటీవల విద్యా, వైద్యానికీ అధిక భాగం ఖర్చు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఉన్న రాష్ట్రంలోనే నెంబరు వన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్విమ్స్‌ను టిటిడిలోకి ఈ ఏడాది విలీనం చేసుకుంది. స్విమ్స్ యూనివర్శిటీని, దానికి అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి మహిళా మెడికల్ కాలేజీ నిర్వహణ బాధ్యతలనూ చేపట్టింది. ఇవి కాక ఎస్‌వి టాటా క్యాన్సర్ ఆసుపత్రికి, అరవింద ఐ ఆసుపత్రికి టిటిడి స్థలాలు కేటాయించి సహకరించింది. ఇటీవల తిరుపతి నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు రేణిగుంట ఎయిర్‌పోర్టు నుంచి తిరుపతి మీదుగా తిరుమలకు వెళ్లేందుకు అవసరమైన రహదారుల, వాటికిరువైపుల ఆకర్షణీయమైన పచ్చదనం, శిల్పాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి పూనుకుంది. తిరుపతి కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్మార్‌సిటిలో బాగంగా రూపుదిద్దుకున్న శ్రీనివాస సేతు (గరుడవారధి) నిర్మాణానికి నిధులు కేటాయించింది. ఇలా చాలా వరకు సహకారం అందించింది. తిరుపతిని మరింత అభివృద్ధి చేసేందుకు ఇటీవల టిటిడి బోర్డు తన బడ్జెట్‌లో ఒక్క శాతం నిధులను కేటాయించేందుకు నిర్ణయించింది. అంతే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి శివాలన లేచింది. టిటిడి నిధులు తిరుపతికి కేటాయించడం అపరాదం అంటూ దూషించింది. ఏకంగా న్యాయస్థానాల తలుపులు తట్టింది. బిజెపి పార్టీ తీరు మొదటి నుంచి ఆక్షేపనీయమే. తిరుపతి అబివృద్ధికి ప్రతిదాంట్లోనూ అడ్డుపడడమే పనిగా పెట్టుకుంది. శ్రీనివాస సేతు నిర్మాణానికి నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించింది. సేతు పిల్లర్లకు స్వామివారి నామాలు పెట్టి అపవిత్రం చేస్తోందని విమర్శించింది. రోడ్ల నిర్మాణానికి పూనుకుంటే అడ్డుపుల్ల వేసింది. స్విమ్స్ విలీనం చేస్తే ఇదేం తీరు అని విమర్శించింది. విద్యాసంస్థలు, ఆసుపత్రుల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తే, ఇలా పంచుకుంటూ పోతే గుడులు, గోపురాలు ఎక్కడ కట్టాలని వాదించింది. ఇప్పుడు తిరుపతి అబివృద్ధికి నిధులు కేటాయిస్తే మరింత ఎక్కువ కేటాయించాలని అడగాల్సింది పోయి. ఆసలు నిధులే ఇవ్వొద్దని పలకడం విడ్డూరం. దేవుడిని అడ్డుపెట్టుకుని బిజపి నీచరాజకీయాలు చేస్తోందని అన్ని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఆఖరికి బిజెపికి మిత్రపక్షమని చెప్పుకునే టిడిపి, వైసిపి, జనసేన సైతం ఈ తీరును ఆక్షేపించాయి. సిపిఎం తొలినుంచి బిజెపి తీరును తప్పుబడుతూ అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని, సభలు, సమావేశాలు పెడుతూ తిరుపతి అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరిద్దామని పిలుపునిచ్చింది. అయినా బిజెపి స్థానిక నాయకుల తీరు విస్తుగొలుపుతూనే ఉంది. తిరుపతి అబివృద్ధికి రాజకీయాలు పక్కన పెట్టి, పార్టీలు, వ్యవస్థలు, సంస్థలు సహకరించి, తిరుపతిని మేటి నగరంగా తీర్చిదిద్దాలని ఆశిద్దాం.

ప్రజా'దృష్టి'

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంద ర్భంగా బిఎన్ కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆదేశాల మేరకు శనివారం ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం బిఎన్ కండ్రిగ గురుకుల పాఠశాలలో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కలుషిత రక్త మార్పిడి ద్వారా, శుభ్రం చేయని సిరంజిల ద్వారా, ఒకరు వాడిన బ్లేడ్ లు వాడటం ద్వారా, మారక ద్రవ్యాలు వాడటం ద్వారా ఈ జబ్బు ఒకరినుండి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. దగ్గడం, తుమ్మడం, దోమకాటు, ఆలింగనం కరచాలనం ద్వారా వ్యాపించదన్నారు. తల్లి గర్భం నుండి బిడ్డకు ఈ వ్యాధి సంక్రమించవచ్చునని, వీటిని అవగాహన చేసుకొని మంచి అలవాట్లతో, పరీక్ష చేసిన బ్లడ్ ఎక్కించడం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం, సురక్షిత లైంగిక పద్ధతులు పాటించటం మొదలైన చర్యలు ద్వారా ఎయిడ్స్ పారదోలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టరు దివాకర్, సిహెచ్‌వో డిఎన్ వెంకటేశులు, ప్రిన్సిపాల్, స్టాఫ్ పాల్గొన్నారు.

మామిడి రైతులు పంట బీమా చేసుకోవాలి

మాట్లాడుతున్న మండల ఉద్యాన శాఖాధికారి శివకుమారి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల 'మామిడి రైతులకు పంట నష్టం వాటిల్లుతోందని, ఈ పంట నష్టం నుంచి ఆదుకునేందుకు ప్రభుత్వం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా '(ఎఐసి) ద్వారా తక్కువ ప్రీమియంతో అందిస్తున్న 'సంపూర్ణ బీమా రీతూ కవచ్'ను సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖాధికారి శివకుమారి మామిడి రైతులకు సూచించారు. చిన్నగొట్టిగల్లు మండల మామిడి రైతులతో శనివారం సమావేశం నిర్వహించి మామిడిలో చీడ పీడలు, సస్య రక్షణ, బీమా తదితరాల పై అవగాహన కల్పించారు. ఆమె పంట బీమా తప్పనిసరిగా చేసుకోవాలని వివరించారు. ఈ రబీ కాలం 2023-24 సంవత్సరానికి ఎకరానికి రూ.1461 ప్రీమియం కట్టాలని, 14 డిసెంబరు 2023 లోగా బీమా తీసుకోవాల్సి వుంటుందన్నారు. 15 డిసెంబర్ 2023 నుండి 31 మే 2024 మధ్య కాలానికి ఈ బీమా వర్తిస్తుందని, బీమా మొత్తాన్ని ఎఐసి రూపొందించిన యా ప్(సరూస్)ద్వారా భూమి పాస్ బుక్ , బ్యాంకు పాస్ , ఆధార్ కార్డు, కౌలు సర్టిఫికెట్ లతో ఎఐసి ఏజెంట్లు, మైక్రో ఇన్సూరెన్స్ ఏజెంట్లు, పిఏసి పి ల ద్వారా బీమా ప్రిమియం చెల్లించి పంట బీమా తీసుకోవచ్చని తెలిపారు. ప్రతి మామిడి రైతు గడువు తేదీ లోగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణిమ, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

కొత్త ఓట్ల తొలగింపు, నమోదుపై దృష్టి పెట్టాలి

గాలి భానుప్రకాష్‌కు చంద్రబాబు సూచన

చంద్రబాబును కలిసిన భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు తిరుమల పర్యటన సందర్భంగా నగరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు చేసినట్లు తెలిపారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో భవిష్య త్తుకు గ్యారెంటీ ఒకటిని, ఇంటింటికీ విధిగా నిర్వహించాలని సూచిం చారన్నారు. ఆన్‌లైనులో నమోదు చేయడం వేగవంతం చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై, టీడీపీ సానుభూతి పరుల ఓట్ల తొలగింపులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపారన్నారు. అధికార వైసీపీ యంత్రాంగం దొంగ ఓట్ల చేర్పులు చేసే అవకాశం ఉందని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే అవకాశం ఉందని టీడీపీ బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా వాటిని పరిశీలించాలని తెలిపారని పేర్కొన్నారు.

ఎస్వీ రత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న ఎస్‌వి రత్నం ఛారిటీస్ అధినేత రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం రాజా వీధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి ఆలయంలో ఎస్వీ రత్నం ఛారిటీస్ అధినేత కంటి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామ్మోహ న్ రావు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఆయనను స్మరించుకుంటూ తన జీవితాంతం ఎస్వీ రత్నం ఛారిటీస్ తరపున ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా వున్నానన్నారు. అంతే కాకుండా ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రజలకు అన్నదానం చేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితాంతం ప్రతి రోజూ పేదవాళ్లకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి గోవింద మాల భక్తులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పునఃప్రారంభం

రైల్వే అధికారులకు ధన్యవాదాలు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ఎన్నో సంవత్సరాలుగా గూడూరు పట్టణ ప్రజలకు ఒకటవ పట్టణం నుంచి రెండో పట్టణానికి వెళ్లడానికి రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఎంతో ఉపయోగకరంగా ఉన్న సమయంలో 2019వ సంవత్సరం లో కరోనా కారణం వల్ల ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మూసి వేశారు. మళ్లీ ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పునః ప్రారంభించడానికి గత నెల 8వతేదీ జరిగిన డిఆర్‌యుసిసి మీటింగ్ లో విజయవాడ డివిజన్ డిఆర్‌యుసిసి మెంబర్, రొటేరియన్ [illegible] శ్యామ్ యాదవ్ మయూరి శ్యాంసుందరరావు) రాత పూర్వకంగా గూడూరు పట్టణ ప్రజల సమస్యను డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర ఆనంద పటేల్ కి తెలిపారు. స్పందించిన ఆయన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని [illegible] పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మయూరి శ్యాం యాదవ్ డిఆర్‌యుసిసి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కు, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కు, గూడూరు స్టేషన్ సూపరింటెండెంట్ పి రాఘవ, గూడూరు రైల్వే స్టేషన్ చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజరు ఆరేటి వెంకటేశ్వరరావుకు, రైల్వే ఆఫీసర్స్ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థి జితేంద్ర కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి : నారాయణ గౌడ్

ప్రజాశక్తి - క్యాంపస్: ఎస్ వి ఆర్ట్స్ కాలేజీ డిగ్రీ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కర్నూలు జిల్లా బీసీ వర్గానికి చెందిన జితేంద్ర కుమార్ [illegible] మృతి చెందడం బాధాకరమని ఏపీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ [illegible] నారాయణ గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జితేంద్ర కుమార్ మృతి పై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. గురువారం అతనిని విజిలెన్స్ రోజంతా కొట్టిన విజిలెన్స్ సిబ్బందిని శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని, బాధితుడి కుటుంబానికి 20 లక్షల రూపాయలు టిటిడి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఒక ప్రకటనలో కోరారు.

కప్పం కడితేనే బతకనిస్తారా : బిల్డర్ నాగేంద్రబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేడు సామాన్యులు వ్యాపారాలు చేసుకునే పరిస్థితులు లేవని, స్థానికంగా ఉండే అధికార పార్టీ నాయకులకు కప్పం కడితేనే బతకనిస్తారని [illegible] డెవలపర్స్ బిల్డర్ యండమూరి నాగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలో 2018 లో స్థానికంగా ఉండే మల్లం చంద్రమౌళి రెడ్డి అనే వ్యక్తి నుండి 45 లక్షల రూపాయలను వెచ్చించి సర్వేనెంబర్ 33/3లోని 100 అంకణాల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అటు తర్వాత కొన్న స్థలంలో అన్ని అనుమతులతో అపార్ట్మెంట్ నిర్మాణం మొదలు పెడితే చంద్రమౌళి రెడ్డి తన స్థలాన్ని తిరిగి తనకు అమ్మాలని, లేదా నిర్మాణం అవుతున్న అపార్ట్మెంట్లో నాలుగు ప్లాట్ లు తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తూ మనోవేదనకు గురిచేసి, తన అనుచరులతో కలిసి భౌతిక దాడులకు తెగబడు తున్నాడన్నారు. జరుగుతున్న తంతుపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదని, ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించడంతో, కోర్టు ఒకటవ తేదీ 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించిందన్నారు. గత 30 సంవత్సరాలుగా గృహ నిర్మాణాలను చేపడుతూ జీవిస్తున్న తనను ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదని, ప్రస్తుతం కనీసం డాక్యుమెంటు రైటర్ కూడా చంద్రగిరి మండలంలో తమకు సహకరించడం లేదని, అంతగా చంద్రమౌళి రెడ్డి తనపై నిఘా ఉంచి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పోలీసు ఉన్నతాధికారులైనా ఈ విషయంలో జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

టిటిడి విజిలెన్సా, వీధిరౌడీలా..? : నారా లోకేష్

ప్రజాశక్తి- క్యాంపస్: ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి జితేంద్ర మరణంపై [illegible], టిటిడి విజిలెన్స్ సిబ్బందిలా లేరని, వైసీపీ వీధిరౌడీల్లా ఉన్నారని, కక్షతో ఫిర్యాదుదారు విద్యార్థిని చంపేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు. విద్యార్థి జితేంద్రకుమార్‌ది ఆత్మహత్య కాదని, ఇది ముమ్మాటికీ వైసిపి సర్కారు చేసిన హత్యేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాంతి భద్రతలు, రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

పోలీసులకు ఎస్‌పి ఆదేశం

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : శాంతి భద్రతలతో పాటు రోడ్డు భద్రత ప్రమాణాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నాయుడుపేట పోలీస్ డివిజన్ పరిధిలోని దొరవారిసత్రం మండల పోలీస్ హౌస్ ను శనివారం ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. రహదారులపై ప్రమాదాలకు కారణమైన డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి వాటిని చట్టపరంగా కట్టడి చేయాలన్నారు. విధి నిర్వహణలో పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తూ శాంతి భద్రతలను కాపాడాలన్నారు. 2023 జనవరి నుండి డిసెంబర్ వరకు నమోదైన కేసుల్లో పరిష్కరించినవి, పరిష్కారం కానీ పెండింగ్ కేసుల దర్యాప్తు వివరాలను, వాటి పురోగతిని ఆరా తీశారు. ప్రధానంగా ప్రజా సమస్యలు జిల్లాస్థాయికి రాకుండా మండల స్థాయి లోని పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని విధి విధానాలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంద స్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. జాతీయ రహ దారులపై నిఘా ఉంచి అక్రమ రవాణాకు కట్టడి చేయాలని ఆదేశించారు. బాలిక లపై జరుగుతున్న అఘాయిత్యాలు, కళాశాలలో ఈవ్ టీజింగ్, పలు రకాల వ్యసనాలకు కారణమవుతున్న వాటిపై మహిళా పోలీసులు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం చట్టాలైన దిశ, ఫోక్సో వంటి చట్టాలను వివరిం చాలన్నారు.

జితేంద్ర కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

విద్యార్థి సంఘాల ఆందోళన

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి జితేంద్ర కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాలేజ్ వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ తక్షణమే విద్యార్థి మరణానికి కారణమైన విజిలెన్స్ అధికారులను, దానికి సంబంధించిన ప్రిన్సిపాల్ ను, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ఆందోళన చేపట్టారు. విద్యార్థి కుటుంబానికి తక్షణమే 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, టిటిడిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. విద్యార్థులపై అత్యంత దారుణంగా దాడి చేసినవారు టీటీడీ విజిలెన్స్ సిబ్బందిలా లేరని, వైసిపి వీధిరౌడీల్లా ఉన్నారని టిటిడి విజిలెన్స్ సిబ్బంది దాడితో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహ్యకు పాల్పడిన విద్యార్థి జితేంద్రకుమార్ ది ఆత్మహత్య కాదని, ఇది ముమ్మాటికీ వైసిపి సర్కారు చేసిన హత్య అని హేమంత్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతల అనుచరగణంతో కలిసి విజిలెన్స్ సిబ్బంది హాస్టల్‌లో చేస్తున్న పెత్తనాన్ని ఎదిరించినందుకే జితేంద్ర కుమార్ పై కక్ష కట్టి దాడి చేశారని ఆరోపించారు. విద్యార్థిపై విజిలెన్స్ సిబ్బంది దాడిచేసి తీవ్రంగా కొడితే కాలేజీ యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. టిటిడి అధికారులు, ఛైర్మన్, ఎస్వీ ఆర్ట్స్ కళా శాల యాజమాన్యం విద్యార్థి మృతిపై స్పందించకపోవడం అనుమానాలకి తావిస్తోందన్నారు. టిటిడి విజిలెన్స్ దాడి చేయడమే జితేంద్ర విద్యార్థి మరణానికి కారణమని, కారకులని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఏపీ స్టూడెంట్స్ జేఏసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, యూనివర్సిటీ అధ్యక్షులు ఉపేంద్ర , మహేంద్ర నాయక్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నాగేశ్వరావు, విజయ్ కుమార్, తిరుమలేష్, నాయకులు ఆషా, గౌతమి, జన సేన విద్యార్థి విభాగం బాటసారి, అధ్యక్షులు శివ శంకర్ నాయక్ పాల్గొన్నారు

యువతలో నైపుణ్యం వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర': ఎమ్మెల్యే

క్రీడాకారులతో ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : యువతలో నైపుణ్యం వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహి స్తున్నామని ఎమ్మెల్యే వెలగ పల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వర ప్రసాద్ రావు మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా'ను గూడూరు నియోజకవర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ ను ఆంధ్రప్రదేశ్‌కు, తమ ప్రాంతం లోని ప్రజలకు చాటి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం లోని యువతీ యువకులలోని నైపుణ్యతను వెలికితీసి మంచి క్రీడాకారులను అందించడానికి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమమే ఇది అని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. రాష్ట్రంలోని క్రీడామైదానాలు చాలా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామని, గూడూరు లో నిత్యం వందలాది క్రీడాకారులు ఏదో ఒక ఆట ఆడుకునే అల్లూరు ఆదిశేషా రెడ్డి మైదానం లో, క్రీడా కారులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా మరుగుదొడ్లు, నడిచే వ్యాయా మకారులకు నడక దారి, జిమ్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయిం చారన్నారు. అభివృద్ధికి సహకరిం చిన ముఖ్యమంత్రికి, గూడూరు నాయకులు, కార్యకర్తలకు, కాంట్రాక్టర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, కరీముల్లా ఖాన్, ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కో ఆర్డినేటర్, గూడూరు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సబ్ సెంటర్ గూడూరు హాకీ కోచ్ దీపక్ ఆకాష్ యమహా సుబ్రహ్మణ్యం, అజీజ్ బాషా, సుమన్ రెడ్డి, మురళి, క్రీడాకారులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించి విద్యుత్ ప్రమాదాలు నివారించాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలని నాయుడుపేట రూరల్ విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కొందరి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయని, స్టార్టర్స్, డబ్బాలు తడిసి వుంటాయని, సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయని, స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చని వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయ కూడదన్నారు. ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా వుందన్నారు. ఇళ్లకు సంబంధించిన సర్వీస్ వైర్లు, వాటితో వెలాడే ఇనుప తీగలను, కరెంట్ స్తంభాలను, ఇనుప స్తంభాలను, లైన్స్ మీద చెట్టు కొమ్మలను ముట్టుకొనే ప్రయత్నం చేయకూడదని తెలిపారు. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు, వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండా లన్నారు. తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకూడదన్నారు. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువల్ల విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైన్‌ఇన్‌స్పెక్టర్, లైన్ మ్యాన్, సబ్ స్టేషన్స్, ఏఇ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లేక 1912 కు ఫోన్ ద్వారా తెలపాలని కోరారు.

బాల్య వివాహ రహిత భారతదేశాన్ని చూడాలి:ఎంపీపీ

పజాశక్తి-నాయుడుపేట : బాల్య వివాహ రహిత భారతదేశాన్ని చూడాలని ఎంపీపీ ధనలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్క రించుకొని నవంబర్ 25 నుండి 4 వారాలపాటు జెండర్ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటివారం మహిళలకు భయం, వివక్ష, హింస లేకుండా గౌరవ ప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకుల పరిష్కారం , లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను కాపాడడంపై ర్యాలీ నిర్వహించారు. రెండవ వారం బాల్య వివాహ రహిత భారత దేశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవ పెరిమిడి సర్పంచ్ శంకరయ్య, ఏరియా కో ఆర్డినేటర్ మురళి ,ఏ పి ఎం ప్రసన్న, సిసిఎస్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతోనే ప్రజల అభివృద్ధి: మంత్రి

గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న మంత్రి రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ పథకాలతోనే ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కెరోజా అన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ పిళ్లారిపట్టు సచివాలయం పరిధిలోని 5 వ వార్డు తాయి మాంబాపురంలో గడప గడపకు మన ప్రభుత్వంను మంత్రి శనివారం నిర్వహించారు. జోరు వర్షంలో అవ్వ తాతలు అక్క చెల్లెలు ఆప్యాయంగా పలకరిస్తూ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్, ఏ హరి. వైస్ ఛైర్మన్‌లు, డి జయప్రకాష్. కౌన్సిలర్లు, సచివా లయం కన్వీనర్, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

తుపాన్ పట్ల అప్రమత్తంగా వుండాలి : తహశీల్దారు

ప్రజాశక్తి - వెంకటగిరి: తిరుపతి జిల్లాకు తుఫాను ముప్పు పొంచి ఉన్నట్లు ఐఎండి నుండి సమాచారం అందిందని వెంకటగిరి మండల తహశీల్దారు పద్మావతి తెలిపారు. శనివారం వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఎస్ఐ నరసింహారావుతో కలిసి వెంకటగిరి మున్సిపాలిటి పరిధిలోని వీరమాంతల గుడివద్ద ఉన్న ముంపు ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆప్రాంత ప్రజలకు పలు సూచనలు చేసి తమ ఫోన్ నెంబర్లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎండి హెచ్చరికల ఆధారంగా గ్రామస్థాయిలో ఉన్న అధికారులను అప్రమత్తం చేశారు. ప్రస్తుత సమాచారం మేరకు డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, అధికారులందరూ అప్రమత్తమై ఉన్నారని, ప్రజలందరూ అవగాహన కలిగి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా 4,5 ఈ రెండు తేదీలలో పిల్లలు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు అందరూ మునిసిపల్ ఏరియాలలో, రూరల్ ఏరియాలలో రి హాబిలిటేషన్(పునరావాస కేంద్రాలు) ఆయా ప్రాంతాలలో ఉన్న సచివాలయాలు, పాఠశాలల్లో సెంటర్లుగా ఏర్పాటు చేశారన్నారు. ఈ సెంటర్లలో 24 గంటలు వసతి, ఫుడ్, ఇతర మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ ముఖ్యంగా 10 రోజుల లోపు డెలివరీ అయ్యే గర్భిణీ వుంటే వారిని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా హాస్పిటల్స్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లల తల్లులు కూడా రిహాబిలిటేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని అందులో పిల్లలకు సంబంధించిన పాలు, ఆహారం వంటివి అందేలా చూస్తున్నామన్నారు. ప్రధానంగా దృష్టి గుడిసెలలో ఉన్నవారు, కచ్చా గృహాల్లో నివసిస్తున్న వారు కూడా ఈ పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని, ఎక్కడా కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులందరూ అప్రమత్తమై వున్నారని, ప్రజల నుంచి కూడా సహకారం కావాలని అందరిని కోరుకుంటున్నానన్నారు. ప్రజలందరూ ప్రభుత్వం సలహాలను పాటిస్తే ఈ తుఫానును సునాయాసంగా ఎదుర్కొనవచ్చని తెలిపారు.

ఓటు మార్పుకు నాంది : రాజేష్ నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఓటు సామాజిక మార్పుకు నాంది పలుకుతుందనీ, వయోజనులందరూ ఓటు హక్కును వినియో గించుకోవాలని ప్రముఖ వైద్యుడు, వ్యాపారవేత్త డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వద్ద ఓటు హక్కు నమోదు-వినియోగంపై డాక్టర్ రాజేష్ నాయుడు యువతకు అవగాహన కల్పించారు. ఓటు ద్వారానే మెరుగైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని సూచించారు. ఓటు ద్వారా అవినీతి పై వేటు వేయడం వల్లనే అమెరికా లాంటి అగ్రదేశాలు ముందుకు దూసుకుపోతున్నాయని ఉదహ రించారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఆ ఓటుతో సరైన నాయకున్ని ఎన్నుకుని సమాజ మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.

నామకరణ వేడుకలో పవిత్ర రెడ్డి

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం కొత్త వీరాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు గాండ్ల మురుగన్ మనవడు నామకరణ వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - కోట: ప్రత్యేక ప్రతిభా వంతులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని [illegible] పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని కోట కోర్టు సివిల్ జడ్జి సిహెచ్. భరత్ కుమార్, ఎంపిడిఓ భవిత అన్నారు. కోట మండలంలోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోట కోర్టు న్యాయ మూర్తి సీ హెచ్.భరత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వికలాంగులు వెనుకబడకుండా కాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి, సమాజం వారికి ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఎంఇఓ దారా మస్తానయ్య, ఎంపిడిఓ మారేళ్ళ భవాని మాట్లాడుతూ దివ్యాంగులు, సామాజిక, ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగు దలను ప్రోత్సహించేందుకు ఈ దినోత్సవం దోహదపడు తుందన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ ఈ. కనిష్క, సీటీఈ ఆర్ పల్లవి,భవిత కేంద్రం సీ.జీ.వి. పి.రేణుక, విద్యార్థిని, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకం పై శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో లైవ్లీహుడ్ బిజినెస్ ఇంకుబేటర్ కేంద్రం ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్రం కోఆర్డినేటర్ ఆచార్య జీవనజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ పాసైన మహిళకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. వివరాలకు 98852 44006 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గుంతల్లో పడి ఆటో బోల్తా

ప్రజాశక్తి -రామచంద్రపురం: రామచంద్రపురం మండలం, సి. రామాపురం ప్రవేశ ప్రాంతంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందున్న రహదారిపై భారీగా గుంతలో ఏర్పడడంతో శనివారం ఓ ఆటో బోల్తా పడింది. దీంతో వాహనం స్వల్పంగా దెబ్బతింది. ఆటోలో రవాణా చేస్తున్న వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి.

క్రికెట్‌లో జాతీయ స్థాయికి ఎంపిక అభినందనీయం

అవినాష్‌ను సన్మానిస్తున్న రోటరి క్లబ్ ప్రతినిధులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణానికి చెందిన దివ్యాంగుడు అవినాష్ జాతీయ స్థాయిలో క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి దేశం తరపున ఆడటం గర్వకారణంగా ఉందని సీనియర్ రొటేరియన్, వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాలు ఆడిటోరియంలో దివ్యాంగుడు అవినాష్ జాతీయ స్థాయిలో క్రికెట్ జట్టుకు ఎంపిక కావడంతో రోటరీక్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, క్లబ్ ప్రతినిధులు కలిసి అవినాష్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత క్రికెట్ పై మక్కువ చూపుతున్నారన్నారు. గూడూ రుకు చెందిన క్రీడాకారుడు అవినాష్ క్రికెట్ లో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సునీతా సేవా సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని రాజావీధిలో ఏర్పాటైన సునీతా సేవాసంస్థ కార్యాలయాన్ని ఎస్.కె.ఆర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు ఉమన్ ఎంపవర్ మెంట్ లో భాగంగా క్షేత్ర పర్యటన చేశారు. మహిళాభివృద్ధి, మహిళా సాధికారత కోసం వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ, వాటికి సంబంధించిన రికార్డులు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కళాశాల హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ జాన్సీవాణి మాట్లాడుతూ నిస్వార్థ సేవా కార్యక్రమాలను సునీతాసేవా సంస్థ ప్రతినిధులు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సారంగం శ్రీనివాసులు, సులక్ష్మి, అధ్యాపకులు శైలజ, కిరణ్మయి, లక్ష్మి, వాణి, లక్ష్మీ హిమబిందు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం వల్ల కాలుష్య నియంత్రణ

జ్ఞాపికను అందిస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి -రేణిగుంట : మొక్కలు నాటడం వల్ల కాలుష్యం నియం త్రిం చవచ్చుని శ్రీరామ ఇంజినీరిం గ్ కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం రేణిగుంట మండలంలోని కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని కళాశాల జాతీయ సేవ విభాగం ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిబిఎస్ఆర్ గ్రూప్ అధినేత హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ పి మనోహర్ రెడ్డి విచ్చేసి కాలుష్యం నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాతావరణంలో కాలుష్యం పెరిగితే అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య నివారణకు సహకరించాలన్నారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివార ణకు చెట్లను కాపాడుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టరు కె జయచంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 2 వ తేదీన కాలుష్య నివారణ దినోత్సవాని జరుపుకుం టా మన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎన్ వాసు, కన్వీనర్స్ కుమారి జమీల, డి పూర్ణచంద్ర రెడ్డి, జాతీయ సేవ విభాగం ఆఫీసర్ ఎస్ చక్రిశ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు నిత్యజీవితంలో వినియోగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు, తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగపు ప్రొఫెసర్ ఆచార్య కే. రమ్య కుబేర్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శబరి వసతి గృహం వద్ద శనివారం ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ పి.లక్ష్మి , విద్యార్థులు, హాస్టల్ కార్మికులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో విదేశీయులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం జర్మనీ, ఫ్రాన్స్, మారుసిస్, ఇటలీ, ఆస్ట్రేలియా చెందిన 120 మంది భక్తులు విచ్చేశారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణీ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేద పండితులచే ఆశీర్వాదం చేయించి ప్రతి ఒక్కరికి కండువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం విదేశీ భక్తులు మాట్లాడుతూ సంప్రదాయానికి ఆకర్షితులై తామందరం భారత దేశంలో వివిధ దేవాలయాలు సందర్శిస్తున్నామని చెప్పారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. మకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మూర్తి స్వామి, చిన్న రావు, ఆలయ ఈవో రామారావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ఓటర్ల పరిశీలన

ఓటర్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈ నెల 2, 3వ తేదీల్లో పోలింగ్ బూత్‌లలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు పరిశీలనలో భాగంగా పుత్తూరు రూరల్ మండలం శిరు గు రాజుపాళెం బూత్ నంబరు 32లో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6కు 2 అప్లికేషన్లు, మరణాలకు సంబంధించిన ఫారం-7 2అప్లికేషన్లు తీసుకున్నామని బీఎల్వో శశికళ తెలిపారు. ఇంకా నమోదుకై ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 32వ బూత్ ఇన్‌ఛార్జి చెరుకుల కరుణా యాదవ్, మాజీ ఎంపీటీసీ కోట గజపతి, మాజీ ఆయకట్టు ఛైర్మన్ కె.లోకనాథం పాల్గొన్నారు.

సమిష్టిగా జాతరను విజయవంతం చేద్దాం: ఛైర్మన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమిష్టిగా ఏడు గంగమ్మల జాతరను విజయవంతం చేద్దామని శ్రీకాళహసీ _శ్వర స్వామి దేవస్థానం ఆలయ పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఏడు గంగల జాతర నిర్వహణపై గంగమ్మ కమిటీలు, అధికారులతో ముత్యాలమ్మ గుడి కళ్యాణమండపంలో శనివారం సమీక్ష సమావేశంనిర్వహించారు. అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ యువత గత నెల రోజులుగా గంగమ్మ జాతర ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారన్నారు. జాతర కమిటీకి ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విధంగా సారెను వారిని తీసుకురమ్మనట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, సిఐ అంజు యాదవ్, ఏడు గంగమ్మ జాతర కమిటీ సభ్యులు సెన్నేరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్, కోళ్ల హరినాథ్, పాలమంగళం సురేష్ గురుకుల్ రవి, శంకర్, జలకం కిషోర్, గురుమూర్తి, విజయ్ కుమార్, బాల,బాలా గౌడ్, యువ కిషోర్,రవి, కిరణ్, రవి, ప్రభాకర్, బుగ్గ హరి, లక్ష్మీపతి, శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను కల్పించండి..

షికారుల డిమాండ్

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలం చింతలపాలెం పంచాయతీలోని మరాఠీపురం గ్రామంలో షికారులు ఎలాంటి జీవనోపాధి పనులు లేక కుటుంబాన్ని పోషించలేని స్థితిలో వున్నారని అయితే ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించాలని తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వాగ్రీవెల్ ట్రైబల్ సొసైటీ అధ్యక్షుడు డబ్బా పరుశునాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రూరల్ మండలం పరమేశ్వరమంగళంలో పట్టపగలు దొంగలు పడ్డారు. శనివారం సాయంత్రం 4.15 గంటల ప్రాంతంలో దాసరి నాగరత్నమ్మ (70) ఇంట్లో పట్ట పగలు చొరబడి ఆమె మెడలో ఆరు సవర్ల బంగారపు బొందు గొలుసు లాక్కుని వృద్ధురాలు మొహం మీద కొట్టి, గొంతు పిసికి పారిపోయారు. స్పృహ కోల్పోయి పడిపోయిన ఆమెను స్థానికులు పరిశీలించి పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నై హాస్పిటల్ కి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది.